క్లుప్తంగా

టీఎంఆర్ దాణాతో పశువులకు ఆరోగ్యం


రైతులకు టీఎంఆర్ దాణాను అందిస్తున్న పశువైద్య సిబ్బంది

కె.కోటపాడు : పాడి రైతులు సమీకృత దాణా(టీఎంఆర్)ను పశువులకు అందిస్తే ఆరోగ్యంతో పాటు, పాల దిగుబడి మెరుగ్గా ఉంటుందని స్థానిక పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.బైరాగి అన్నారు. కె.కోటపాడు, దేవరాపల్లి మండలంలోని రైతులకు వచ్చిన టీఎంఆర్ దాణాను బుధవారం ఆయా గ్రామాల్లోనే అందించారు. రెండు మండలాల్లో రైతులకు 25 టన్నుల టీఎంఆర్ దాణాను 60 శాతం రాయితీ ధరకు అందించినట్లు పేర్కొన్నారు. మార్కెట్‌లో ఈ దాణా కిలో రూ.16 కాగా రాయితీపై కిలో రూ.6.50కు ప్రభుత్వం అందిస్తోందన్నారు. కొరువాడలో జరిగిన పంపిణీలో పశువైద్యాధికారి సీహెచ్‌వై నాయుడు, పశు వైద్య సహాయకుడు రొంగలి సాయి పాల్గొన్నారు.

దేవరాపల్లి : సంపూర్ణ మిశ్రమ దాణాతో పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుందని మామిడిపల్లి పశు వైద్యాధికారి జి.ప్రియాంక అన్నారు. తారువ, పెదనందిపల్లిలో 6 టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా బుధవారం పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 శాతం సబ్సిడీపై అందిస్తున్న సంపూర్ణ మిశ్రమ దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేత వృధాను అరికట్టడంతో పాటు గడ్డి కోయడం, రవాణా ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు.

గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు


కేజే పురం పీహెచ్‌సీలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి ప్రసాదుపాత్రుడు

మాడుగుల రూరల్: ప్రతి నెల మొదటి బుధవారం యుఏపీ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నట్టు కె.జె.పురం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.శివప్రసాదుపాత్రుడు తెలిపారు. బుధవారం పీహెచ్‌సీ ఆవరణలో గర్భిణులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ అధికారి సీహెచ్ పుష్పమ్మ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రక్తం తక్కువగా ఉన్న గర్భిణులకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ వేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 11న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో గర్భిణులకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రావణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లారీ యజమానుల సంఘ నూతన కార్యవర్గం

నర్సీపట్నం: స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. లారీ యార్డులో బుధవారం ఓనర్స్ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కట్టా భూషణం, వైస్ ప్రెసిడెంట్ పుర్రె కనకారావు, సెక్రటరీగా రుత్తల రామగోవింద్, జాయింట్ సెక్రటరీగా దన్నిన గోవిందరావు, కోశాధికారిగా లంక చినవెంకటరమణ, ముఖ్య సలహాదారుగా లంక గోవిందలను ఎన్నుకున్నారు.

పోతురాజుబాబు విగ్రహానికి విరాళం

మాడుగుల రూరల్: మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో పోతురాజుబాబు విగ్రహం ఏర్పాటుకు నిధులు సమీకరిస్తున్నారు. దీనికి స్థానిక పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, వరలక్ష్మి దంపతులు బుధవారం రూ.15 వేలు విరాళం అందించారు.

పెంపుడు కుక్కలకు ఉచిత టీకాలు నేడు

నర్సీపట్నం/రోలుగుంట : జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు గురువారం ఉచిత వ్యాక్సిన్లు వేయనున్నట్టు పశువైద్యాధికారులు పుష్ప, నూకేశ్వరరావు, సురేష్‌లు బుధవారం తెలిపారు. నర్సీపట్నం చెట్టుపల్లి పశువైద్యశాల, రోలుగుంట పశువైద్య కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్‌ను ఉచితంగా వేస్తామన్నారు. పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

జగనన్న సురక్షతో చేరువగా సేవలు



కొత్తకోటలో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

- ఉచితంగా 11 రకాల పౌర సేవలు
- ఉత్సాహంగా జగనన్న సురక్ష శిబిరాలు

జగనన్న సురక్ష కార్యక్రమం దరఖాస్తుల పరిష్కారంలో సంచలనం రేపుతోంది. దరఖాస్తు చేసుకున్న రెండు మూడు రోజుల్లోనే ధ్రువపత్రాలు అందిస్తూ రికార్డు సృష్టిస్తోంది. సాంకేతిక సమస్యలు, అవసరమైన ధ్రువపత్రాల్లేక సంక్షేమ పథకాలకు నోచుకోలేని వారి పాలిట జగనన్న సురక్ష.. సంక్షేమ రక్షగా మారుతోంది. ప్రతి రోజూ వందల వేల సంఖ్యలో ధ్రువపత్రాలు జారీ చేయడంతో ప్రజలు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు చెప్పుకుంటున్నారు.

రావికమతం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వేలాది సమస్యలు, రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, పార్టీలకతీతంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ధర్మశ్రీ అన్నారు. బుధవారం కొత్తకోట-1, మేడివాడ గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో ఎవరికి ఏం కావాలన్నా, అన్ని శాఖల అధికార్లను ఇక్కడికే రప్పించి సంబంధిత పత్రాలను ఉచితంగా ఇవ్వడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ఏళ్ల తరబడి రేషన్ కార్డులు పొందనివారు వలంటీర్‌కు చెప్తే చాలు.. వారం రోజుల పాటు గ్రౌండ్ వర్క్ చేసి గ్రామ సభలోనే ఇచ్చేస్తారన్నారు. బుధవారం కొత్తకోటలో 1,156, మేడివాడ 515 సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్‌లు పందల దేవా, వజ్రపు శివ, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చర్జి కోటేశ్వరరావు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాధరావు, ఎంపీటీసీ గొర్లె సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : సీఎం జగన్ పాలనలో ప్రజలకు సులభంగా, వేగవంతంగా మేలు కల్పించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ జగన్మోహన్ తెలిపారు. మండలంలోని దాలివలస, గవరపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పౌర సేవలు పొందేందుకు మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేదన్నారు. జగనన్న సురక్ష ద్వారా ఇంటికి వచ్చిన వలంటీర్‌కు సంబంధిత పత్రాలను అందిస్తే రోజుల వ్యవధిలోనే 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. వీటితో పాటు సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హత ఉన్నా వివిధ కారణాల చేత లబ్ధి చేకూరకపోతే ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. సర్పంచ్‌లు భూమిరెడ్డి దేముళ్లు, తోట భవాని, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రామునాయుడు, ఎంపీటీసీ చీపురపల్లి అచ్చిబాబు, మండల ప్రత్యేక అధికారిణి నాగలక్ష్మి, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఎంపీడీవో కె.శచీదేవి, డిప్యూటీ తహసీల్దార్ డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ముకుందపురం సర్పంచ్ కర్రి గణేష్ తెలిపారు. ముకుందపురం సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సేవల్లో భాగంగా కుల ధ్రువీకరణ పత్రాలు 202, ఆదాయ ధ్రువపత్రాలు 201, కొత్త రేషన్‌కార్డులు 9, ఇంటి పట్టాలు 4, భూమి మ్యూటేషన్‌కు సంబంధించి వచ్చిన ఒక దరఖాస్తుదారుకు సంబంధిత పత్రాలు అందించారు. మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ గోపాలరాజు, ఎంపీటీసీ సభ్యురాలు దండి నాగరత్నం, వంటర్లపాలెం సర్పంచ్ అల్లాడ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ తెప్పల శివకుమారి, పంచాయతీ కార్యదర్శి రెడ్డి కవిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, వీఆర్వో భరద్వాజతో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

దేవరాపల్లి : జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని దేవరాపల్లి ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరీ, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ బూరె బాబురావు అధ్యక్షతన, కలిగొట్లలో సర్పంచ్ గొర్రుపోటు సుధారాణి అధ్యక్షతన బుధవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో వారు పాల్గొన్నారు. బూరె బాబూరావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో తమ గ్రామానికి కొత్తగా 26 అభయ హస్తం పింఛన్లు మంజూరయ్యాయన్నారు. బోయిలకింతాడలో 346, కలిగొట్లలో 206 దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందించారు. మండల ప్రత్యేక అధికారి వి.రవీంద్రనాథ్, కోఆప్షన్ సభ్యుడు దండే జాన్ విక్టర్, వైఎస్సార్‌సీపీ మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, ఎంఎల్‌వో అన్నం పవన్‌కుమార్, కలిగొట్ల ఎంపీటీసీ రుత్తల లక్ష్మి, తహసీల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీడీవో సీహెచ్ సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ జి.సంతోషి నళిని తదితరులు పాల్గొన్నారు.


పైడిపాలలో ధ్రువపత్రాలు అందిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ


దాలివలసలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందిస్తున్న అనురాధ, జగన్‌మోహన్

నాతవరం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు పూర్తవుతున్నాయని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. మండలంలో బుధవారం చెర్లోపాలెం, గన్నవరం సచివాలయాల్లో జగనన్న సురక్షలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. లబ్ధిదారులకు పలు సర్టిఫికెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ఎస్‌వీ శ్రీనివాస్‌నాయుడు, ఎంపీడీవో హనుమంతరావు, వైస్ ఎంపీపీ పైల సునీల్, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, సర్పంచ్‌లు పైల శిరీష, బొడ్డు సత్యనారాయణ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ చినబాబు పాల్గొన్నారు.

గొలుగొండ: అభివృద్ధి, సంక్షేమంతో పాటు సంక్షేమ పథకాలకు కావాల్సిన సర్టిఫికెట్లు సైతం ఇంటి వద్దనే అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు నర్సీపట్నం మార్కెట్‌యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ తెలిపారు. ఏఎల్‌పురం, పాకలపాడు గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి, 1,098 మంది దరఖాస్తుదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు మంజూరు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లోచల సుజాత, రాజాన పద్మ, ఎంపీడీవో డేవిడ్‌రాజు, తహసీల్దార్ ఆనందరావు, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, ఈవోఆర్డీ రఘు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండలంలోని పైడిపాల, కొండలఅగ్రహారం సచివాలయాల వద్ద జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ మాట్లాడుతూ సచివాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు కార్యాలయాల చుట్టూ ధ్రువపత్రాల కోసం తిరగాల్సిన పనిలేకుండా ప్రభుత్వం సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం ఎంపీడీవో అరుణశ్రీ మాట్లాడుతూ పైడిపాలలో 540, కొండలఅగ్రహారంలో 480 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను అందించామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, తహసీల్దార్ ప్రసాద్, ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి, డీటీ శంకర్రావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు రుత్తల జ్యోతి, పోలిరెడ్డి అచ్చియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : జగనన్న సురక్ష ద్వారా ప్రభుత్వం ఇంటి వద్దకే సేవలు అందిస్తోందని ఆర్డీవో హెచ్.వి.జయరాం అన్నారు. మున్సిపాలిటీ 10, 13 సచివాలయాల్లో జగనన్న సురక్షలో 350 మంది దరఖాస్తుదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందించారు. కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, కర్రి వీనుల చైతన్య, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కర్రి శ్రీనివాసరావు, అర్జున్‌వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ కనకారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– చెట్టుపల్లిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా వెంటనే ధ్రువీకరణపత్రాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో జయమాధవి, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, పార్టీమండల యూత్ నాయకులు నానాజీ, సర్పంచ్ నూకరత్నం, మండల సచివాలయ కన్వీనర్ శానపతి వెంకటరత్నం పాల్గొన్నారు.

చీడికాడ: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బైలపూడిలో నిర్వహించిన శిబిరంలో ఎంపీపీ కురచా జయమ్మ పాల్గొని ధ్రువపత్రాలు అందించారు. జెడ్పీటీసీ సభ్యురాలు లాలం శారద జానకిరాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, వైస్ఎంపీపీ ధర్మి శెట్టి స్వాతి కొండబాబు, కురచా నారాయణమూర్తి, యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ ఈర్లె చైతన్య పాల్గొన్నారు.


లబ్ధిదార్లకు సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రజాప్రతినిధులు


గన్నవరంలో సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రజాప్రతినిధులు


బోయిలకింతాడలో ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు


ముకుందపురంలో ధ్రువపత్రాలు అందిస్తున్న సర్పంచ్ గణేష్ తదితరులు

రెండు రోజుల్లో ధ్రువపత్రం


గ్రామ వలంటీర్ మా ఇంటికి వచ్చి జగనన్న సురక్ష గురించి చెప్పింది. అందులో అందిస్తున్న 11 రకాలైన పౌరసేవలను వివరించింది. వాటిలో నాకు ఉద్యోగ అవకాశాల కోసం అవసరమయ్యే కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నా. పత్రాలను వలంటీర్‌కు ఇచ్చి రెండు రోజులు అయ్యింది. ఈ రోజు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రెండు ధ్రువపత్రాలను అందించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఎక్కడకూ తిరగాల్సిన పని లేకుండా ధ్రువపత్రాలు పొందడం ఆనందంగా ఉంది.

–గొర్లె నాగమణి, గవరపాలెం గ్రామం, కె.కోటపాడు

సంక్షేమ పథకాలే సర్కారు పనితీరుకు కొలమానం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో డిప్యూటీ సీఎం బూడి
- రూ.2.30 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు


స్థానికులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల: ఇంటింటికీ అందుతున్న సంక్షేమ పథకాల అమలే తమ ప్రభుత్వ పనితీరుకు కొలమానమని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని జాలంపల్లి పంచాయితీలో రావిపాలెం, కుముందాంపేట, కొర్ర మామిడిపాలెం, ఎల్.కొత్తపల్లి, మేడవీధి, గొప్పూరు, సిరిపురం, గొప్పులపాలెం, పెదపిట్టగెడ్డ, చిన పిట్టగెడ్డ, జాలంపల్లి, బుట్ల జాలంపల్లి, కామకూటం కొండవీధి గిరి గ్రామాల్లో వర్షాన్ని కూడా లెక్క చేయకుండా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని కుటుంబాల వారీగా గణాంకాలతో సహా వివరించారు. కొన్ని గిరి గ్రామాలకు వాహనాలు వెళ్లకపోవడంతో బైక్‌పై వెళ్లి గడప గడపకు నిర్వహించారు. రావిపాలెం గిరి గ్రామానికి సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. మారుమూల గిరి గ్రామం సిరిపురం రోడ్డుకు నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. పంచాయతీలో ఇంటింటికీ కుళాయిలుకు రూ.2.30 కోట్లను మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు జరుగుతున్నాయన్నారు. ఎల్.కొత్తపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న గిరి మహిళ కొదమ భానుప్రియకు నగదు అందించి భరోసానిచ్చారు. జాలంపల్లిలో రెండు ఇల్లు దగ్ధం కావడంతో బాధితులు ఆర్థిక సాయం అందించి, ప్రభుత్వపరంగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో భర్త మృతి చెంది ఇద్దరు చిన్నారులతో బాధపడుతున్న నిరుపేద సూకూరి లక్ష్మికి నగదు సాయం చేశారు. బుట్ల జాలంపల్లిలో అర్హులైనవారికి పట్టాలిచ్చి, రైతు భరోసా అందించాలని అధికారుల్ని ఆదేశించారు. అంతకు ముందు అడుగడుగునా మహిళలు పూలతో స్వాగతం పలికారు.

కార్యక్రమంలో ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీలు తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, కొత్తపల్లి శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ, మండల సచివాలయ కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ దారా మల్లేశ్వరిచిన్ని, ఉపసర్పంచ్ బోర లక్ష్మి, ఎంపీపీ సాగాని కొండమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శేనాపతి కొండలరావు, ఎం.కోడూరు, శంకరం, సర్పంచ్‌లు గొళ్లవిల్లి సంజీవరావు, శొలం రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు, బోర చిన్న, కోరుకొండ చెల్లంనాయుడు, కోట్ని శ్రీరాంమూర్తి, పడాల అప్పలనాయుడు, సయ్యపురెడ్డి నారాయణరావు, తాళ్లపురెడ్డి సోమన్నదొర, తాళ్లపురెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ ఆహార పరిశ్రమలతో అధిక లాభాలు

మాడుగుల రూరల్: ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం(పీఎంఎఫ్ఎంఈ)లో ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని అధిక ఆదాయం పొందవచ్చని మండల ఉద్యానవన శాఖాధికారి వి.భాను పుష్పలీలావతి తెలిపారు. బుధవారం స్థానిక ఐకేపీ(వెలుగు) కార్యాలయంలో వెలుగు సీసీలు, వీవోఏలు, ఇతర సిబ్బందికి ఈ పథకంపై అవగాహన కల్పించారు. చిరు వ్యాపారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు 90 శాతం బ్యాంకు రుణం ఇస్తుందని, మిగిలిన 10 శాతం లబ్ధిదారులు భరిస్తే సరిపోతుందన్నారు. దీనిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. ఈ పథకంలో భాగంగా గత ఏడాది మాడుగుల, ఘాట్‌రోడ్డు జంక్షన్లో ఏర్పాటు చేసిన యూనిట్లను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎంవో అప్పలనర్సమ్మ, జిల్లా రిసోర్స్ పర్సన్ శివ, వెలుగు సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు బ్రూసెల్లోసిస్ నివారణ టీకాలు

దేవరాపల్లి : మండలంలోని అన్ని పశు వైద్యశాలలు, రైతు భరోసా కేంద్రాలలో ఆడ దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలను వేస్తున్నట్లు మామిడిపల్లి పశు వైద్యాధికారి జి.ప్రియాంక తెలిపారు. బుధవారం మామిడిపల్లి పశు వైద్యశాలలో టీకా కార్యక్రమాన్ని ప్రారంభించి, పాడి రైతులకు పశు పోషణ, వాటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. నాలుగు నుంచి 8 నెలల వయసున్న ఆడ దూడలకు ఈ టీకాలను వేయించాలన్నారు. ఈ నెల 20 వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పెంపుడు కుక్కలకు అన్ని పశువైద్యశాలల్లో గురువారం నుంచి యాంటీ రేబీస్ టీకాలను ఉచితంగా వేస్తామన్నారు.

సేవకు సత్కారం


జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణంలో ఉత్తమ పనితీరు కనబరచిన దేవరాపల్లి ఎం.అలమండ ఇంజినీరింగ్ అసిస్టెంట్ రెడ్డి లక్ష్మి మండల స్థాయి ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. అనకాపల్లి జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంలో ఆమెను సంస్థ అధికారులు సత్కరించి జ్ఞాపిక అందించారు. – దేవరాపల్లి

మండల సమావేశం రేపు

రోలుగుంట: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పరిషత్ అధ్యక్షుడు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత ఈ నెల 7న నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.ప్రభాకర్రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో పలు అంశాలను చర్చించనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆహ్వానితులంతా వచ్చి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

గొలుగొండ : ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డేవిడ్‌రాజు తెలిపారు. కార్యక్రమానికి మండలంలో ఉన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, అధికారులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాకవరపాలెం: విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ బాలకృష్ణ తెలిపారు. మాకవరపాలెం 33కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి, సహకరించాల్సిందిగా కోరారు.

గంజాయి రవాణాపై కఠిన చర్యలు

దేవరాపల్లి: గంజాయి రవాణా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు దేవరాపల్లి ఎస్ఐ డి.నాగేంద్ర తెలిపారు. బుధవారం దేవరాపల్లి శివారు శ్రీరాంపురం వై జంక్షన్, జీనబాడు చెక్ పోస్టు వద్ద తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండంలోని పలు పంచాయతీల నుంచి దేవరాపల్లి మీదుగా పూర్తి స్థాయిలో గంజాయి రవాణాను అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ శ్రేణులు


ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు, చిత్రంలో బొడ్డేడ ప్రసాద్

మునగపాక : వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు కోరారు. మండలంలోని గొల్లలపాలేనికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు శీరా రమణమ్మ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధికి ఎంతోమంది ఆకర్షితులై పార్టీలో చేరడం శుభ పరిణామమన్నారు. పార్టీలో చేరిన వారిలో మొల్లి సింహాచలం, మొల్లి కృష్ణ, కామరాజు, అప్పలనాయుడు, వెంకునాయుడు, రాము, లక్ష్మణ, అప్పలరాజు తదితరులున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యానాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్‌లు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి



అభివృద్ధి పనుల తీర్మానానికి వినతి పత్రం ఇస్తున్న పాలకవర్గ సభ్యులు

మాకవరపాలెం: గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి అన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై బుధవారం అన్ని పంచాయతీల పరిధిలో ప్రత్యేక సభలు నిర్వహించారు. ఈ సభల్లో పంచాయతీ పాలకవర్గాలు పాల్గొని గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులపై చర్చించారు. వీటిని చేపట్టేందుకు తీర్మానాలు చేశారు. మాకవరపాలెం పంచాయతీలో నిర్వహించిన సభకు సర్పంచ్, ఉప సర్పంచ్‌లు హాజరుకాకపోవడంతో వార్డు సభ్యుడు సూర్యనారాయణ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వివిధ సమస్యలను ఈవోపీఆర్డీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో సుమారు రూ.20 లక్షలతో కమ్యూనిటీ భవనం, మసీదుకు చుట్టూ ప్రహరీ, కొత్తవీధి, బీసీ కాలనీల్లో సీసీ రోడ్లు, కల్వర్టుపై పలకల ఏర్పాటుకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బాలదొర, ఎంపీటీసీ సభ్యుడు సర్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఇంటింటికీ కుళాయిలు

- వడ్డాది 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ


జోరు వానలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట : మేజర్ పంచాయితీ వడ్డాదిలో వంద రోజుల్లో ఇంటింటికీ కుళాయిల్ని ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం జోరువానలో వడ్డాదిలోని అదత్రా, గొల్ల, ఈబీసీ, దొబాబు, పల్లె, సగర వీధుల్లో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని, సంక్షేమ పథకాల లబ్ధిని ఆరా తీశారు. సీఎం జగన్ పాలనలో పార్టీలకు అతీతంగా అందరికీ మేలు జరుగుతోందని పలువురు స్థానికులు ఆయనకు తెలిపారు. సుమారు 20 వేలు జనాభా ఉన్న మేజర్ పంచాయతీలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, టీడీపీ ప్రభుత్వంలో ఇళ్లు కట్టుకున్న వారికి పేమెంట్లు చెల్లించలేదని పలువురు ఆయనకు మొరపెట్టుకున్నారు. వడ్డాదిలో ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు రూ.కోటీ 60 లక్షలు మంజూరు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. పలు వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలతో పాటు కల్యాణ మండపాలు ఏర్పాటు చేస్తామని భరోసానిచ్చారు. కస్తూర్బా గురుకుల పాఠశాల, ఎస్సీ వసతి గృహం, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందేలా చూడాలన్నారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, కోపరేటివ్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు, సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి సూరి అప్పారావు, ఎంపీటీసీ కోరుకొండ లీలావతి రమణ, నాయకులు గుమ్మిడి ప్రసాద్, వీర్ల సురేష్, పాలిమేర క్రిష్ణ, వెలుగుల అయ్యన్నదొర, తెప్పల నాగేశ్వరరావు, బేతి వరలక్ష్మి, ఈవో లవరాజు, వీఆర్వోలు సుధాకర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.